# BLOOD DONATION

Our college NSS unit organized blood donation camp in association with Govt. Hospital Vijayawada and Eluru govt. hospital on 14-12-2022 at our college. Camp commenced at 9 a.m. 107 students and some staff members donated blood.NSS volunteers participated in the programme. Hospital doctor and staff supervised the camp. They appreciated the spirit of our students and motivated them to show the same in the future programme. Chairmen, Director, Principal, and other staff members attended the camp.

ఆంధ్రప్రభ

## ఉషరామాలో రక్తదాన శిబిరం

- 117 యూనిట్ల రక్త సేకరణ
- డాక్టర్ శ్యాంసుందర్ వెల్లడి



రక్తదానం చేస్తున్న దృశ్యం

ఏలూరుక్రైమ్,డిసెంబర్ 14(ప్రభ న్యూస్) : ఉషరామా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు అని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఉషారామ కళాశాలకు చెందిన 117 మంది విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రక్తదానం చేశారు అని అన్నారు. కళాశాల డైరెక్టర్ కె రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని అలా చేయటం ఒక వరంగా భావించాలని అన్నారు. ప్రతి సంవత్సరం తమ కాలేజీలో రక్తదాన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ రక్తం లేక ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. అపోహాలను వీడనాడి ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ శ్రీరంజిత, కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీహరి బాబు, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ జయలక్ష్మి, టెక్నీషియన్లు ఇందా నా సత్యనారాయణ, అటెండర్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

Date: 15/12/2022, Edition: West Godavari, Page: 2
Source : https://epaper.prabhanews.com/

ఈనాడు
epaper.eenadu.net



## విద్యార్థుల రక్తదానం

**ఉం**గుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ, ఏలూరు ప్రభుత్వాసుపత్రి, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 117మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. రక్తదానం ప్రాముఖ్యతను డా.శ్రీహరిబాబు, ప్రిన్సిపల్ ప్రసాద్, డైరెక్టర్ రాజశేఖర్ వివరించారు. వైద్యులు రంజిత, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**- న్యూస్‌టుడే, తేలప్రోలు(గన్నవరం గ్రామీణం)**

Date : 15/12/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI KRISHNA ) PageNo : 04

# యువత రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి

ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత రక్తదాన శిబిరం



**ఉంగుటూరు, ఉదయతార** : మండలంలోని తేలప్రోలు గ్రామంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విజయవాడ మరియు ఏలూరు ప్రభుత్వఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో 117 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలన్నారు. ప్రతి ఏటా తమ కళాశాలలో రక్తదాన కార్యక్రమము ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డా.ప్రసాద్ మాట్లాడుతూ ప్రాణాపాయపరిస్థితుల్లో ఉన్న వారిని రక్షించాల్సిన బాధ్యత నేటి యువతదేన్నన్నారు.అపోహాలను విడనాడి ప్రతిఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.శ్యాంసుందర్, డా. రంజిత,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా. వి.శ్రీహరి బాబు, తదితరులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి



# రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**ఉంగుటూరు, డిసెంబరు 14 :** రక్తదానం చేస్తే ఆపదలో వున్న ఒకరికి ప్రాణదానం చేసినట్లేనని, మనవల్ల ఒకరి ప్రాణాలను కాపాడగలిగే అరుదైన అవకాశం కేవలం రక్తదానంతో మాత్రమే దక్కుతుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ అన్నారు. కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, విజయవాడ, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉషారామా కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 117మంది విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖరరావు మాట్లాడుతూ, రక్తదానం పట్ల వున్న అపోహల్ని విడనాడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ శిబిరంలో ఏలూరు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.శ్యామ్‌సుందర్, డాక్టర్ శ్రీరంజిత, వైద్యసిబ్బంది, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు పాల్గొన్నారు.

సాక్షి

# రక్తదానం చేస్తే ఆరోగ్యానికి మేలు



నున్న వికాస్ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు



తేలప్రోలులో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**విజయవాడ రూరల్:** రక్తదానం చేస్తే ప్రాణ దానం చేసినట్టేనని కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి అన్నారు. నున్న వికాస్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు చైర్మన్ మాట్లాడుతూ మనం చేసే రక్తదానం వల్ల ఆపదలో ఉన్న ప్రాణానికి నిలబెట్టుకోవచ్చని అన్నారు. రక్తదానం ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కారణం అవుతుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జీ సమరం మాట్లాడుతూ రక్త దానం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఇతరుల ప్రాణాలను కాపాడతారని అన్నారు. డాక్టర్ టీ రమణ మాట్లాడుతూ సీపీయూల వంటి ఎలక్ట్రానిక్ స్క్రాప్ భాగాలు సీసం, కాడ్మియం, బెరీలియం వంటి హానికరమైన పదార్థాలను కలిగి ఉంటాయని తెలిపారు. ఈ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయటం పారవేయటం వల్ల కార్మికులు, వారి సంఘాల ఆరోగ్యానికి గణనీయమైన ప్రమాదం వాటిల్లుతుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం 300 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎస్ సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ టి రమణ, జాతీయ సేవా సమితి కో ఆర్డినేటర్ ఎస్ గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 117 మంది రక్త దానం

**ఉంగుటూరు:** రక్తదానం చేస్తే ఒకరికి ప్రాణదాతలు అవుతారని ఏలూరు ప్రభుత్వాస్పత్రి వైద్యుడు శ్యామ్ సుందర్ అన్నారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో ఏలూరు, విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో రక్త దానం శిబిరం బుధవారం నిర్వహించారు. ప్రాణపాయ స్థితిలో వారికి రక్తం అందించేందుకు ప్రతి ఏటా తమ కళాశాలలో రక్త దానం శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తదానంపై అపోహాలు వీడీ రక్త దానం చేసేందుకు అందరూ ముందుకు రావాలని కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో కళాశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు 117 మంది రక్త దానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, డాక్టర్ రంజిత, ఎన్‌ఎస్‌ఎస్ విభాగ అధికారి శ్రీహరి బాబు పాల్గొన్నారు.

Date: 15/12/2022, Edition: Vijayawada(Penamaluru), Page: 9
Source : https://epaper.sakshi.com/

# రక్తం దానం చేయడంవల్ల మరో వ్యక్తి ని కాపాడినట్లే

## విద్యార్థులకు సూచించిన ప్రిన్సిపాల్



గన్నవరం ,డిసెంబర్ 14వార్తప్రభ ఓ వ్యక్తి ని కాపాడటమంటే చాలా ఖర్చుతో కూడిన పనికాదని కేవలం మీరు రక్తం దానం చేయడం ద్వారేనే చేయ్యవచ్చుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జివిఎస్ కె ప్రసాద్ పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో విజయవాడ,ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రుల సంయుక్తంగా రక్తదాన శిబిరం జరిగింది. ఈసందర్భంగా117 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ,అధ్యాపకులు రక్తం ఇచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిలో అధికంగా రక్తం లేకపోవడంతో చనిపోతుంటారని ,అలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండాలంటే రక్తం అవసరమైన వారికి రక్తం ఇవ్వాలని ,అలాఇవ్వడం వల్ల మరో ప్రాణాన్ని కాపాడివారిమవుతామన్నారు.కళాశాల డైరెక్టర్ డా.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ఓ బాధ్యతగా తీసుకోవాలని ఆదిశగా ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచించారు. వైద్యులు జి.శ్యామ్ సుందర్ ,డా.రంజిత ,ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.







GPS Map Camera
Krishna, Andhra Pradesh, India
HVHF+6XQ, Andhra Pradesh 521286, India
Lat 16.577869°
Long 80.874825°
14/12/22 10:44 AM GMT +05:30
Google


GPS Map Camera
Krishna, Andhra Pradesh, India
HVHF+6XQ, Andhra Pradesh 521286, India
Lat 16.577899°
Long 80.874754°
14/12/22 10:45 AM GMT +05:30
Google

